ప్రమాద బాధితులకు 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

విశ్వంభర, తలకొండపల్లి:

రంగారెడ్డి జిల్లా తాండూరు ఆర్టీసీ బస్సు కంకర లోడుతో వస్తున్నటిప్పర్ మీర్జా పూర్ దగ్గర ఢీకొని సుమారు 20 మంది ప్రయాణికులు అక్కడికక్కడే మరణించడం జరిగింది వారి ఆత్మకు శాంతి కలగాలని టిఆర్ఎస్రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు వారి కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగిందిచనిపోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వప రంగా ఒక్కొక్క కుటుంబానికి 25లక్షల చొప్పున ఎక్స్గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. కార్యక్రమంలో మాజీ సర్పంచులు బోసు వెంకటయ్య, లింగం గౌడ్, రమేష్ , చంద్రయ్య పాల్గొన్నారు.

పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

విశ్వంభర,ఆమనగల్లు:

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎంఈఓ పాండు తెలిపారు.డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ %ఓ% రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్, తెలంగాణ సమగ్ర శిక్షణ శాఖ సూచన మేరకు మండలంలోని ప్రతి పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాలల్లో చేపట్టాల్సిన పారిశుధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నిరోధించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఉపా ధ్యాయులకు సూచించారు. నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తరగతి గదులు, టాయి లెట్లు, ఆటస్థలాలు, అసెంబ్లీ ప్రాంతాలు, సిబ్బంది గదులు, నీటి ట్యాంకులు శుభ్రపరచు కోవాలని సూచించారు.విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో స్ఫూర్తి దాయకమైన విద్యను అందించడమే తమ లక్ష్యమని ఎంఈఓ పాండు తెలియజేశారు.

హరీష్ రావును పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి

విశ్వంభర, హనుమకొండ:

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, తండ్రి సత్యనారాయణ ఇటీవలే మృతిచెందగా హైదరాబాద్ లోని వారి స్వగృహంలో వారిని పరామర్శించి సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ,మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

ఈదమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట ఆహ్వానం

విశ్వంభర, సంగారెడ్డి:

సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని అమీన్పూర్ గ్రామంలో పురాతన దేవాలయం అయినటువంటి ఈదమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సోమవారం నాడు ఏర్పాటుచేసిన ఈదమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో అమీన్పూర్ గౌడ సంఘం మరియు ఈదమ్మ తల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి అమీన్పూర్ మున్సిపాలిటీ మరియు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున గౌడ సంఘ నాయకులు గ్రామస్తులు గ్రామ పెద్దలు హాజరయ్యారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నర్సింహ గౌడ్ ను వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈదమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా "ప్రెస్ క్లబ్" భవనాలు నిర్మించాలి

విశ్వంభర,సూర్యాపేట:

రాష్ట్రవ్యాప్తంగా "ప్రెస్ క్లబ్" భవనాలు నిర్మించాలని కోరుతూ నవంబర్ రెండవ వారంలో అన్ని జిల్లా కేంద్రాలలో.. .నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి సోమవారం ఒక ప్రకటన ప్రకటనలో తెలిపారు.మూర్చానలు ప్రజలకు ప్రభుత్వానికి సమాచారం అందజేస్తున్న... జర్నలిస్టులకురాష్ట్రంలో నిలువనీడలేకుండా పోతుందని జర్నలిస్టుల సంక్షేమం గురించి ఆలోచించే నాధుడు కరువయ్యాడని ఎంతోకాలంగా డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించక పోవడానికి ప్రధానంగా జర్నలిస్టుల సంఘాలలో ఐక్యమత్యం లేకపోవడం ఒక కారణం అని చెప్పారు.కొన్ని ప్రాంతాలలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం భవనాలు నిర్మించడానికి ముందుకు వచ్చినప్పటికీ తమది అంటే తమదే సొంతాని దొర్జన్యమైన ఆలోచన చేస్తున్న యూనియన్ల నాయకుల విధానంతో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడానికి ముందుకు వచ్చిన వారు సైతం వారి ఆలోచనను విరమించుకునేలా జర్నలిస్టు సంఘాలలో కొంతమంది చేయడం విచారకరమని తెలిపారు.ఇకనైనా అన్ని యూనియన్ల సంఘాల నాయకులు విభేదాలపైకి వచ్చి తమ సమస్యలు పరిష్కరించుకోవాలని తమలో ఎటువంటి ఇగో ఫీలింగ్స్ ఉన్న పక్కనపెట్టి భవిష్యత్తు రాబోయే తరానికి ఒక చక్కటి బాటలు వేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడాలని కోరారు.నవంబర్ రెండో వారంలో సూర్యాపేట నుండి ప్రారంభించబోయే నిరాహార దీక్ష కార్యక్రమానికి అన్ని యూనియన్లు,ప్రజాసంఘాలు, పార్టీలు,కుల సంఘాలు మద్దతును తీసుకుంటామని యాదగిరి తెలిపారు.

నాణ్యమైన సేవలకు చిరునామా పటాన్ చెరు పెద్దాసుపత్రి

నిపుణులైన వైద్యులు.. అత్యాధునిక వసతులు

ప్రతి వైద్యుడు సేవా దృక్పథంతో పనిచేయాలి

పటాన్చెరు శాస నసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

విశ్వంభర, సంగారెడ్డి:

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు ఆనియలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగాపేరొందిన పటాన్చెరు పట్టణంలోగల టంగుటూరి అంజయ్య ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నాణ్యమైన సేవలకు చిరునామాగా నిలుస్తోందని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆసుపత్రిని ఆధునిక సౌకర్యాలతో ఆధునికీకరించడంతో పాటు, రోగులకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామని తెలిపారు. సోమవారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోని అన్ని విభాగాలను పరిశీలించారు. రోగు లను అడిగి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి అత్యధిక శాతం నిరుపేదలే వైద్యం కోసం వస్తున్నారని.. సేవా దృక్పథంతో వైద్యం అందిస్తూ వారి మన్ననలు పొందాలని వైద్యులకు సూచించారు. ఆస్పత్రి వైద్యులు సిబ్బంది అందించిన సేవల మూలంగానే కేంద్ర ఆరోగ్య శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో పటాన్చెరు ప్రభుత్వఏరియా ఆసుపత్రికి నాణ్యమైన సేవల విభాగంలో జాతీయ స్థాయిలో ఏడవ స్థానం లభించిందని తెలిపారు. ఇదే దృక్పథంతో మరిన్ని అవార్డులను సాధించాలని కోరారు. ప్రతి సంవత్సరం 1500 కు పైగా ప్రసూతి ఆపరేషన్లు నిర్వహించడంతోపాటు, 2 లక్షలకు పైగా రోగులకు ఔట్ పేషెంట్ విభాగంలో సేవలు అందించడం గర్వకారణమన్నారు. అన్ని విభాగాల్లో 24 గంటల పాటు వైద్య సేవలు అందించడంతోపాటు, వివిధ రకాల ల్యాబ్ టెస్టులు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నెలకొన్న పలు సమస్యలను సూపరింటెండెంట్ చంద్రశేఖర్ ఎమ్మెల్యే జీఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. మరమ్మత్తులకు గురైన ఆక్సిజన్ ప్లాంట్లను వెంటనే పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రిలో పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డయాలసిస్ యూనిట్ ద్వారా ప్రతి నెల 33 మంది రోగులు చికిత్స పొందుతున్నారని తెలిపారు. రోగుల సంఖ్యకు అనుగుణంగా వైద్యులను నియమించాలని కోరుతూ అతి త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞాపన చేయనున్నట్లు తెలిపారు. అతి త్వరలో మరో అంబులెన్స్ కొనుగోలుకు నిధులు కేటాయిస్తానని తెలిపారు. పేద మధ్య తరగతి కుటుంబాలకు చెందిన ప్రజలు ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తారని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ సేవల్లో లోపం ఉండకూడదని ఆదేశించారు. సౌకర్యాలు లేవంటూ రోగులను వేరే ఆసుపత్రులకు రిఫర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆర్ఎంవో ప్రవీణ, ఆస్పత్రి సలహా సంఘం సభ్యులు రాములు గౌడ్, కంకర సీనయ్య, మాజీ కార్పొరేటర్ అంజయ్య, ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.

ఇంటింటి ఆరోగ్య సర్వే నిర్వహించి ముందు జాగ్రత్తలు తీసుకోవాలి

విశ్వంభర హనుమకొండ:

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు నేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయపర్తి వర్ధన్నపేటలో పర్యటించి రికార్డులు, ఐవిఆర్, మందుల నిల్వల స్టోర్ పరిశీలించడం జరిగినది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సిబ్బందికి తగిన సూచనలిస్తూ అధిక వర్షాలు కురవడం వలన ఇంటింటి సర్వే ద్వారా వ్యాధిగ్రస్తులను గుర్తించి అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలనిసిబ్బందిని ఆదేశించినారు. గర్భిణీ స్త్రీలను సురక్షితముగా ప్రభుత్వ ఆసుపత్రులలో అడ్మిట్ చేయాలని ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించినారు. వర్షాలు అధికంగా కురియడం వలన ఆరోగ్య సమస్యలు రాకుండా ప్రజలు వేడి చేసి చల్లార్చిన నీటిని తీసుకోవాలని, వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని ,బయటి ఆహార పదార్థాలను తీసుకోరాదని కోరినారు. ఎవరికైనా అంటువ్యాధులు మలేరియా, ఫైలేరియా, చికెన్ గునియా, మెదడువాపు ,డెంగ్యూ, తీవ్రమైన నీళ్ళ విరేచనాలు, టైఫాయిడ్ వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది కావున ఎలాంటి వ్యాధి లక్షణాలు ఉన్నా కూడా వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని సంప్రదించి తగిన పరీక్షలు చికిత్సలు తీసుకొని ఎలాంటి అనారోగ్య సమస్యలకు గురికాకుండా ఉండాలని ప్రజలను కోరినారు. ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు ఎవరికి కూడా ఎలాంటి సెలవులు మంజూరు చేయడం జరగదు, కాబట్టి వారికి నిర్దేశించిన ఉద్యోగం చేస్తున్న హెడ్ క్వార్టర్ లలోనే ఉండి తగిన సేవలు అందించాలని ఆదేశించినారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కోరినారు. కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ , డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ల ఆదేశాల ప్రకారం సిబ్బంది అప్రమత్తంగా ఇంటింటి సర్వే ద్వారా వచ్చే రిపోర్ట్ ను ప్రతిరోజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వరంగల్ లో అందజేయాలని తెలిపినారుఉద్యోగంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపైన చర్యలు ఉంటాయని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సిబ్బంది సీసీ నాగరాజు మొదలగు వారు పాల్గొన్నారు.

భక్తులకు ఎలాంటి అసౌకర్యం రానీవొద్దు

విశ్వంభర, పుట్టపర్తి:

శ్రీసత్యసాయి బాబా 100 వ జయంతోత్సవాల ఏర్పాట్లపై కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎస్పీ సతీష్ కుమార్, జేసీ మంత్రి మౌర్య భరద్వాజ్,ఆర్డీఓ సువర్ణ, ఇతర ప్రభుత్వ అధికారులుభగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జయంతోత్సవాల సం దర్భంగాపుట్టపర్తికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు సూచించారు. పుట్టపర్తి కలెక్టరేట్లో సోమవారం సత్యసాయిబాబా 100వ జయంతి ఉత్సవాలపై కలెక్టర్ శ్యాంప్రసాద్ అధ్యక్షతన సత్యసాయి ట్రస్ట్ సభ్యులు, ప్రభుత్వ అధికారులతో నిర్వహించిన సమీక్షసమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. పుట్టపర్తి మున్సిపాలిటీ అత్యంత సుందర పట్టణంగా తీర్చిదిద్దాలని అధికారులకు తెలిపారు. పుట్టపర్తికి విచ్చేసిన భక్తులకు త్రాగునీరు, వైద్య చికిత్స శిబిరాలు మరుగుదొడ్లు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని వెల్లడించారు. బుక్కపట్నం కొత్తచెరువు ఏనుముపల్లి చెరువు వద్ద ఈత గా లతో భద్రత ఏర్పాట్లు చేయాలని సూచించారు. బెంగళూరు హైదరాబాద్ తిరుపతి చెన్నై తమిళనాడు అనంతపురం ధర్మవరం రైల్వే స్టేషన్ పుట్టపర్తి రైల్వే స్టేషన్ హిందూపురం మడకశిర కదిరి ప్రాంతాల నుంచి భక్తులే ఎక్కువగా వస్తారని తగిన ఆర్టీసీ బస్సుల అదనంగా ఏర్పాటు చేసి ప్రమాణ సౌకర్యం కల్పించాలని రవాణా శాఖ అధికారులను కోరారు. పుట్టపర్తిలో ట్రాఫిక్ సమస్య లేకుండా పోలీసు భద్రత ఏర్పాటు చేయాలని కోరారు. పుట్టపర్తికి విచ్చేసే వివిఐపీ వీఐపీ లకు మౌలిక వసతులు కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అందుకు తగినట్లుగా ముందస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,సత్యసాయి ట్రస్ట్ సభ్యులు చలం ,ట్రస్ట్ సభ్యులు ,జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ,జేసి మంత్రి మౌర్య భరద్వాజ్ , , వెలుగు పిడి నరసయ్య ఆర్టీసీ ఆర్ఎం మధుసూదన్ ట్రాన్స్కో ఎస్ ఈ సంపత్ ,ఆర్ డబ్ల్యూఎస్ పంచాయతీరాజ్ ,పిఆర్ ఎస్ ఈ, ఆర్ అండ్ బి అధికారులు, ఇరిగేషన్ అధికారులు, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ నరసింహమూర్తి ,సమాచార శాఖ జిల్లా అధికారి పురుషోత్తం ,ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఉచిత సేవల కోసమే న్యాయ సేవా కేంద్రాలు

విశ్వంభర, మెట్ పల్లి:

పేద ప్రజలు మరియు బాధితుల కోసమే ఉచిత న్యాయ సేవా కేంద్రాలు ఉన్నాయని సీనియర్ సివిల్ జడ్జి మరియు మండల లీగల్ సర్వీసెస్ చైర్మన్ డి. నాగేశ్వర్ రావు అన్నారు. సోమవారం లీగల్ సర్వీసెస్ దినోత్సవం సందర్భంగా బార్ అసోసియేషన్ హాల్లో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డబ్బులు చెల్లించి న్యాయవాదిని పెట్టుకునే స్తోమత లేనివారికి మండల లీగల్ సర్వీసెస్ ద్వారా ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేసే సౌకర్యం ఉందన్నారు. పోలీస్ స్టేషన్ లో న్యాయం జరగని పక్షంలో కూడా బాధితులు కేంద్రాన్ని సంప్రదించి సత్వర న్యాయం పొందవచ్చన్నారు. లోక్ అదాలత్ కార్యక్రమాలు కూడా లీగల్ సర్వీసెస్ కేంద్రాల ద్వారే జరుగుతాయని, ఈ నెల 15 రోజున రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో జరగే లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంఠి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బోగిటి రాజ శేఖర్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ హఫీజ్, మీడియేషన్ సభ్యులు మచ్చ రమణ మూర్తి, చాప వందన, ఒజ్జల శ్రీనివాస్, తునికి వేణుగోపాల్ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సిద్దిపేట రూరల్ మాజీ వైస్ ఎంపీపీ శేరుపల్లి యాదగిరి, నాయకులు రవి, పోతుల మల్లేశం, బండి శ్రీకాంత్ తదితరులు సోమవారం పరామర్శించారు. హరీశ్‌రావు తండ్రి సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ సత్తా చాటాలి

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

విశ్వంభర, పటాన్ చెరు:

సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు త్వరలో జరగనున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జాతీయ స్థాయి పోటీలలో తెలంగాణ రాష్ట్ర సత్తాను చాటాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.ఇటీవల పటాన్చెరులో జరిగిన ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి అండర్ 14 బాలురు బాలికల కబడ్డీ, అండర్ 17 బాలుర వాలీబాల్ పోటీలలో విజేతలు ఆదరించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు, కోచ్ లకు సోమవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ సొంత నిధులతో కొనుగోలు చేసిన ట్రాక్ సూట్లను ఆయన పంపిణీ చేశారు. జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులకు రవాణా భత్యం అందించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వతహాగా క్రీడాకారుడైన తాను క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నారని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గాన్ని కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో పటాన్చెరు పట్టణంలో వివిధ క్రీడల్లో జాతీయస్థాయి పోటీలు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. విద్యతోపాటు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేలా తల్లిదండ్రులు తమ విద్యార్థులను ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. జాతీయస్థాయి పోటీల్లోనూ మెరుగైన ప్రదర్శన అందించి తెలంగాణ రాష్ట్ర కీర్తిని ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు డివిజన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీలు యాదగిరి యాదవ్, శ్రీశైలం యాదవ్, దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, దశరథ్ రెడ్డి, సిబిలు వినాయక రెడ్డి, లాలు నాయక్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మండల విద్యాశాఖ అధికారులు పిపి రాథోడ్, నాగేశ్వర్ రావు నాయక్, బండి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి దేవాలయ భూమిపూజ

విశ్వంభర, సంగారెడ్డి:

సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపల్ పరిధి లోని బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ గుట్ట పైన ఒక కోటి 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మించబోతున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, అయ్యప్ప భక్తుల సమక్షంలో వేద పండితుల వేద మంత్రోచ్ఛారణలమధ్య ఎమ్మెల్యేజీఎంఆర్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ ప్రజలలో భక్తి భావం పెంపొందించడంలో దేవాలయాల పాత్ర కీలకమని, ఎంతగానో ఉపకరిస్తాయని తెలిపారు. అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో సొంత నిధులతో 200 కు పైగా దేవాలయాలు నిర్మించడం జరిగిందని తెలిపారు. అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి భక్తులందరూ విరివిగా విరాళాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నర్సింహ గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి...

బకాయిలు విడుదల చేయాలంటూ మంత్రుల ఇండ్ల ముట్టడి

విశ్వంభర, హైదరాబాద్:

విద్యార్థుల ఫీజుల విడుదలలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదలకు డిమాండ్ చేస్తూ హైదరాబాద్లో మంత్రుల నివాస సముదాయం వద్ద ముట్టడి చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రజనీకాంత్, కార్యదర్శి టి.నాగరాజు మాట్లాడుతూ, పేద, దళిత, గిరిజన, వెనకబడిన వర్గాల విద్యార్థులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. గత ప్రభుత్వం కాలంలో రూ.6300 కోట్లు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో రూ.4100 కోట్లుమొత్తం రూ.10,500 కోట్లు బకాయిలుగా ఉన్నాయని తెలిపారు. విద్యాశాఖకు మంత్రి నియమించని ముఖ్యమంత్రి విద్యారంగాన్ని తక్కువ చేసి చూస్తున్నారని విమర్శించారు. ప్రజాప్రతినిధులు నెల జీతం అలస్యం కాకుండా పొందుతుండగా, విద్యార్థుల ఫీజులు ఎందుకు పెండింగ్లో ఉంచుతున్నారని ప్రశ్నించారు. మంత్రుల నివాస సముదాయం వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థి నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. పలువురిని అరెస్టు చేసి బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.కిరణ్, నాయకులు శంకర్, అశోక్ రెడ్డి, జి.కార్తిక్, లెనిన్ గువేరా, రమేష్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.